తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
10-06-2026
బుధవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 123
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
www.siridaily.com
సిరి
People's Voice వార్తపత్రిక
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
epaper.siridaily.com
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు
స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

# కరెంట్ లేదని ట్వీట్ చేస్తే..
# కనీస విచారణ లేకుండా బదిలీ!

- సీఎం సభకు విద్యుత్ అంతరాయం కలగొద్దని మరమ్మతులు
- ఉన్నతాధికారుల అనుమతితోనే 'లైన్ క్లియర్' తీసుకున్న ఏఈ
- రెండ్రోజుల ముందే వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం
- సాంకేతిక కారణాలతో 14 విల్లాలకు నిలిచిన కరెంట్
- గంటల తరబడి కరెంట్ లేదంటూ ఓ విల్లా యజమాని ఎక్స్ లో ఫిర్యాదు
- ట్విట్టర్ ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించి ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎంఓ
- వాస్తవాలు వివరించినా వినని ఉన్నతాధికారులు
- చివరకు ఏఈ చక్రపాణిని కార్పొరేట్ కార్యాలయానికి సరెండర్

SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LTD.
(A Govt. of Telangana Undertaking)
(Formerly Central Power Distribution Company of Andhra Pradesh Ltd.)
Corporate Office:6-1-50, Mint Compound, Hyderabad 500004
(Telangana State, India)
CIN U40109TG2000SGC034116, Website:www.tgsouthernpower.org

Memo No.CE(HRD&Trg)/GM(Adm.)/AS(Estt.)/PO(Estt-I)/200/26, Dt.08.06.2026

Sub:- TGSPDCL – HRD – E.S- Sri **M.Chakrapani (Emp ID No.1071948)**, AE/Op/Maheshwaram/Rajendranagar Circle- **Transfer – Orders-** Issued.

****

**Sri M.Chakrapani, (Emp.Id.1071948)**, AE/Op/Maheshwaram/Rajendranagar Circle is transferred and directed to report to the Chief Engineer (HRD&Trg)/Corporate Office immediately.

**JITESH V.PATIL, I.A.S.,**
**CHAIRMAN AND MANAGING DIRECTOR**

To
**Sri M.Chakrapani,** AE/Op/Maheshwaram/Rajendranagar Circle.
Through : The SE/Op/Rajendranagar Circle.

**Copy to:-**
The Chief Engineer/Opn/Ranagareddy Zone/TGSPDCL.
The Chief Engineer/HRD&Trg/Corporate Office/TGSPDCL.
The Superintending Engineer/Opn/Rajendranagar Circle /TGSPDCL.
The DE/T to CMD/TGSPDCL/Corporate Office/Hyderabad.
PS to CMD/TGSPDCL/Corporate Office/Hyderabad.
The PS to All Directors/TGSPDCL/Corporate Office/Hyderabad.
Stock File.

//FORWARDED :: BY ORDER//
PERSONNEL OFFICER



**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:** వాస్తవం ఏంటో తెలుసుకోకుండా, క్షేత్రస్థాయి పరిస్థితిని సమీక్షించకుండా కేవలం ఒక ట్వీట్ ఆధారంగా నిబద్ధత గల అధికారిని ఉన్నతాధికారులు బలి చేశారు. ముఖ్యమంత్రి సభకు విద్యుత్ అంతరాయం కలగకుండా మరమ్మతులు చేయించడమే ఆ అధికారి చేసిన నేరంగా మారింది. మహేశ్వరం విద్యుత్ ఏఈ బదిలీ వ్యవహారం ఇప్పుడు విద్యుత్ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలో కందుకూరు డివిజన్ లో గల మహేశ్వరం సెక్షన్‌లో చక్రపాణి అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. బుధవారం ఆ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో..



# ఆదాయానికి మించి
# 300శాతం ఆస్తులు!

- ఏసీబీ వలలో ఆర్అండ్‌బీ అధికారి మోహన్ నాయక్
- మియాపూర్‌లోని ఇంట్లో రూ. 65 లక్షల నగదు, బంగారు బిస్కెట్లు లభ్యం
- భారీగా కిలోల కొద్దీ బంగారం, స్థిరాస్తుల దస్తావేజుల గుర్తింపు
- నిజామాబాద్‌లో వ్యవసాయ భూములు, హైదరాబాద్‌లో పలు ప్లాట్లు
- అధికారిపై కేసు నమోదు.. ఏసీబీ దర్యాప్తు

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:** రాష్ట్రంలో మరో భారీ అవినీతి తిమింగలం అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఏసీబీ అధికారులు అవినీతిపరుల భరతం పడుతున్నారు. ఒకరిని మించి మరొకరు అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకున్న ఉదంతాలు వరుస దాడుల్లో వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా రోడ్లు, భవనాల శాఖ (ఆర్అండ్‌బీ) ఈఎన్సీ మోహన్ నాయక్ ఇంట్లో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. ఏకంగా ఆయన తన ఆదాయానికి మించి 300 శాతం అదనపు ఆస్తులు కూడబెట్టినట్లు అధికారుల విచారణలో తేలింది.

**9 చోట్ల ఏకకాలంలో దాడులు..**
మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆర్అండ్‌బీ ఈఎన్సీ మోహన్ నాయక్ నివాసంతో

మిగతా 2వ పేజీలో..



# ప్రజల కోసం పనిచేసే
# ఇందిరమ్మ రాజ్యం

- పదేళ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పులపాలు చేశారు
- డిస్కంలను ముంచేసి ఇప్పుడు కల్లాల్లోకి వస్తామంటారా?
- ధాన్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా కేంద్రం ఎందుకు కొనడం లేదు?
- హరీష్ రావు రోజుకో అబద్ధాన్ని సృష్టిస్తున్నారు
- త్వరలో 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా
- ఒకే విడతలో రూ.22 వేల కోట్ల రైతు రుణ మాఫీ
- 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధికి రూ.60 కోట్లతో విద్యుత్ పనులు
- బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

**స్టేషన్ ఘన్‌పూర్, సిరి న్యూస్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రతిపక్ష బీఆరఎస్‌లు కుమ్మక్కై రైతులను, ప్రజలను వంచిస్తున్నాయని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం పల్లగుట్ట గ్రామంలో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తమ

మిగతా 2వ పేజీలో..

# ముందు అంగన్‌వాడీలకు
# జీతాలు చెల్లించండి



- బీఆర్ఎస్ లీడర్ హరీశ్ రావు

**హైదరాబాద్, సిరి న్యూస్ :** మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని మభ్యపెడుతున్న రేవంత్ రెడ్డీ.. ముందు అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించి, మహిళల పట్ల గౌరవాన్ని నిలబెట్టుకో అని అసెంబ్లీలో బీఆర్ఎస్

మిగతా 2వ పేజీలో..




# ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు



- మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా
- 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు
- హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి
- ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారహి విమర్శలు
- మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టుకుపోతాయన్న ఎన్‌డీఎసఏ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూన9 సిరి న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండించిన 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని మరోసారి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల

మిగతా 2వ పేజీలో..



# ప్రజా నమ్మకమే
# ఈ ప్రభుత్వ బలం

3

- పాలేరు నియోజకవర్గంలో 'ప్రజా దర్బార్' విజయవంతం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి



# మహిళలు ఎదుగుతుంటే
# ఓర్వలేని బిఆర్ఎస్

- ఫ్రీ బస్సు తీసుకొస్తే కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు
- మంత్రి సీతక్క ఘాటు విమర్శలు

3




# జీహెచ్ఎంసీ ఎన్నికలకు
# బండి సంజయ్ దూరమా?

- ప్రచార బాధ్యతలపై కమలం పార్టీలో చర్చ
- హైదరాబాద్ నేతలతో కనిపించని సఖ్యత
- ఎన్నికలకు పూర్తిగా దూరమైతే సెల్ఫ్ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని భావన
- వరంగల్‌పైనే ఆసక్తి చూపుతున్న కేంద్ర మంత్రి?

3


# మైనారిటీల ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి
# కట్టుబడి ఉన్నాం

- మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్
- చరిత్రాత్మక మెగా జాబ్ మేళా ఘనంగా ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 9 సిరి న్యూస్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మైనారిటీల సంక్షేమ శాఖ, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్(టీజీఎంఎఫ్‌సీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్‌లో మెగా

మిగతా 3వ పేజీలో..



# బాసర గోదావరిలో
# ముగ్గురి గల్లంతు

2

- గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాలు వెలికితీత



## బాసర గోదావరిలో ముగ్గురి గల్లంతు

**నిర్మల్, జూన్9 సిరి న్యూస్**

నిర్మల్ జిల్లా బాసరలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తూ మంగళవారం గల్లంతయ్యారు. సాయంత్రం వారి మృతదేహాలు బయట పడ్డాయి. ఈ ఘటనతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనపై బాసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్‌లోని కాచిగూడ చప్పల్ బజార్ ప్రాంతానికి చెందిన కుటుంబ సభ్యులు బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనం కోసం ఇవాళ వచ్చారు. దర్శనానికి ముందు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తుండగా ముగ్గురు సోదరులు నీటిలో మునిగిపోయారు. మాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు, గజ ఈతగాళ్లతో రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి. కొన్ని గంటల పాటు గాలించాక.. ముగ్గురి మృతదేహాలను వెలికితీశారు గజ ఈతగాళ్లు. మృతులను చెందిన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31)గా గుర్తించారు. ముగ్గురూ సొంత అన్నదమ్ములేనని అధికారులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు ఒకేసారి మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన బాసర, కాచిగూడలో తీవ్ర విషాద ఛాయలు నింపగా, స్థానికులను కూడా కలచివేసింది. గోదావరి నదిలో స్నానాలు చేసే సమయంలో భక్తులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, లోతైన ప్రాంతాలకు వెళ్లవద్దని పోలీసులు సూచించారు.

## ముందు అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించండి

**మొదటిపేజీ తరువాయి**

డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీష్‌రావు డిమాండ్ చేశారు. రెండు నెలలుగా జీతాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 62వేల మంది అంగన్‌వాడీల కష్టాలు మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నెలలతరబడి జీతాలు ఇవ్వకుండా అంగన్‌వాడీలను వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి ఉసురు తప్పకుండా తగులుతుందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సీతక్క సాటి మహిళల కన్నీటి గోస అర్థం చేసుకోకపోవడం శోచనీయమన్నారు. అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీచర్లు అని పోస్టును ఉన్నతీకరించారని, వారి గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. 2014 నాటికి ఆ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ బీఆరఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించామన్నారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.18,000లకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకొచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారని, కానీ రెండున్నరేండ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీగతీ లేదని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రెటేరియట్‌కు పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి కర్కశంగా వ్యవహరించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి.. మీ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీకొడుతున్నారన్న విషయాన్ని గుర్తించండని హితవు పలికారు. అంగన్‌వాడీల వేతనాలను చెల్లించాలని, అప్ గ్రేడ్ చేసిన మినీ అంగన్‌వాడీలకు ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న పెంచిన వేతనాలను తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీష్‌రావు అన్నారు.



## హైదరాబాద్ అతలాకుతలం !

**తెలంగాణ బ్యూరో సిరి న్యూస్:**

హైదరాబాద్ మహానగరంలో మంగళవారం ఆకస్మికంగా కురిసిన వర్షం నగరవాసులను ఇబ్బందుల పాలు చేసింది. విద్యానగర్, కాచిగూడ, గచ్చిబౌలి,ఐకియా సర్కిల్ తదితర ప్రాంతాలలో వర్షం మూలంగా భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. దింతో గంటల తరబడి ప్రజలు ట్రాఫిక్లో చిక్కుకోవాల్సి వచ్చింది.

**చెరువును తలపించిన గచ్చిబౌలి రోడ్లు!**


గచ్చిబౌలి ప్రాంతంలో మంగళవారం వర్షం భారీగా కురియడంతో రోడ్లు చెరువులను తలపించాయి.వాహన దారులు కాలువల పైనుండి ప్రయాణం చేయాల్సి వచ్చింది.చాల చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది.

**పాతబస్తీలో ఇద్దరు మృతి**

హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో ఇద్దరు యువకులు షార్ట్ సర్క్యూట్ వల్ల చనిపోయారు. ఎల్టీ ఏబీ కేబుల్ వర్షానికి జారీ వారి పైన పడటంతో మృతిచెందినట్టు అధికారులు తెలిపారు. జాఫర్ (25 )స్పాట్ లోనే చనిపోయాడు అబూ (16 )ఒవైసీ ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించినట్టు అధికారులు తెలిపారు.

**గంటల తరబడి ట్రాఫిక్ లోనే !**

అనుకోకుండా కురిసిన వర్షం మూలంగా హైదెరాబాద్ లోని చాల ప్రాంతాల్లో భారీగానే వర్షం కురిసింది. దింతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాల చోట్ల గంటల తరబడి రోడ్లపైనే ఉండాలి వచ్చింది. కొన్ని ప్రాంతాలలో ఐతే ట్రాఫిక్ లో చిక్కుకొని జనం విలవిల్లాడారు. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయ్యింది. దాదాపు ప్రధాన కూడళ్ల వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్ క్లియర్ చేయడానికి పోలీసులు శ్రమించాల్సి వచ్చింది.



# ప్రజల కోసం పనిచేసే 'ఇందిరమ్మ రాజ్యం'

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వం చేస్తోన్న రికార్డు స్థాయి ధాన్యపు కొనుగోళ్లు, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బీఆరఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని నిప్పులు చెరిగారు. గత బీఆరఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్ర సంపదను, వనరులను విచ్చలవిడిగా దోపిడీ చేసిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచేసి వెళ్లారు. ఆ పాపానికి ఇప్పుడు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ.76 వేల కోట్లను అసలు, వడ్డీల రూపంలో బ్యాంకులకు కట్టాల్సి వస్తోంది. ఆ అప్పులే లేకపోయి ఉంటే ఈ రూ.76 వేల కోట్లను ప్రజల సంక్షేమానికి అందించి రాష్ట్ర దశ, దిశ మార్చేవాళ్లం అని అన్నారు. పేదల సొమ్మంతా గత పాలకుల ఇళ్లకే పోయిందని, అందుకే పదేళ్లలో పేదలకు సన్న బియ్యం గానీ, ఇందిరమ్మ ఇళ్లు గానీ ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు.

**డిస్కంలను ముంచేసింది మీరు కాదా?**

పదేళ్లపాటు ఉచిత కరెంట్ ఇస్తున్నామని బీఆరఎస్ నేతలు గప్పాలు కొట్టుకున్నారే తప్ప డిస్కంలకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా వాటిని అప్పుల పాలు చేశారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. మీరు చేసిన తప్పుల వల్ల డిస్కంలు ఆదాయం లేక, క్వాలిటీ పవర్ ఇవ్వలేక ఇబ్బందిపడ్డాయన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక రైతులు కట్టాల్సిన రూ.14 వేల కోట్లను, పేదల ఉచిత కరెంట్ (గృహజ్యోతి) బిల్లు రూ.5 వేల కోట్లను.. మొత్తంగా రూ.19 వేల కోట్లను ప్రతి నెలా నేరుగా డిస్కంలకు చెల్లిస్తూ క్వాలిటీ పవర్ ఇస్తున్నామని చెప్పారు.. దీనిపై కూడా అభాండాలు వేయడం బీఆరఎస్ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు.

**హరీష్ రావు రోజుకో అబద్ధాన్ని సృష్టిస్తున్నారు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తుంటే పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీష్ రావు కేవలం వార్తల్లో ఉండటం కోసం రోజుకొక అబద్ధపు వార్తను సృష్టిస్తున్నారు. గాలి కబుర్లు పోగేసి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలుతున్నారు. అధికారం పోవడంతో తట్టుకోలేక కట్టుకథలు అల్లుతున్నారు అని భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.



**రైతులను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసిన బీజేపీ**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కూడా భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రైతులను కార్పొరేట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీద వదిలేయాలని కేంద్రం చూస్తోందని ఆరోపించారు. మద్దతు ధర ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరి రాష్ట్రాలు కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని ఎఫ్‌సిఐ ద్వారా ఎందుకు సేకరించడం లేదని ప్రశ్నించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఎఫ్‌సీఐ ద్వారా కేంద్రమే కొనుగోలు చేసేదని, ఇప్పుడెందుకు ఆ వ్యవస్థను నిర్వీర్యం చేశారు అని సూటిగా ప్రశ్నించారు. కేంద్రం కొన్నా కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రమను గౌరవిస్తూ చివరి ధాన్యపు గింజ వరకూ కొంటుందని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా మద్దతు ధరతో మొక్కజొన్నలు కొంటున్నారా అని ప్రశ్నించిన ఆయన కేవలం తెలంగాణలోనే మొక్కజొన్నను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసిందని గుర్తు చేశారు.

**తగుదునమ్మా అంటూ కల్లాల్లోకి వస్తారా?**

రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 72.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుంటే తగుదునమ్మా అంటూ బీజేపీ, బీఆరఎస్ నాయకులు కల్లాల్లోకి వస్తాం, రైతుల కన్నీళ్లు తుడుస్తాం అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇన్ని రోజులు మీరెక్కడికి పోయారు అని ప్రశ్నించారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని భట్టి స్పష్టం చేశారు. ఒకే విడతలో రూ.22 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత తమదేనని, విమర్శలు మాని దమ్ముంటే కేంద్రం చేత ధాన్యం కొనుగోలు చేయించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.

**పేదల గృహ నిర్మాణానికి పెద్దపీట**

గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ పేరుతో పేదలను వంచించిందని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని తొలి విడతగా రూ.22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికి అదనంగా మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఉండకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు.

**మహిళా సాధికారతకు అండ**

మహిళా సంఘాలకు రెండున్నరేళ్లలోనే రూ.67 వేల కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు ఇప్పించామని, ఐదేళ్లలో ఈ మొత్తాన్ని రూ.1.25 లక్షల కోట్లకు పెంచుతామని భట్టి విక్రమార్క వెల్లడించారు. మహిళా సంఘాలే స్వయంగా బస్సులు కొనుగోలు చేస్తే వాటిని ఆర్టీసీలో తిప్పి వారికి స్థిరమైన ఆదాయం కల్పించే వినూత్న కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేస్తున్నామని వివరించారు.

**స్థానిక సమస్యలపై సానుకూల స్పందన**

నియోజకవర్గంలో రూ.60 కోట్లతో సబ్‌స్టేషన్ల భూమి పూజలు, ప్రారంభోత్సవాలు జరిపారు. సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరిన పలు అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. రఘునాథపాలెంలో 232 కేవీ సబ్‌స్టేషన్ అప్‌గ్రేడేషన్‌పై తక్షణమే సాధ్యాసాధ్యాల పరిశీలన జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న కరెంట్ లైన్ల మార్పిడి పనుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తానని సభాముఖంగా మాట ఇచ్చారు. గతంలో పక్కనబెట్టిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తోందని, ఈ నియోజకవర్గానికి కూడా సబ్‌ప్లాన్ నిధులు పెద్ద ఎత్తున వస్తాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పల్లగుట్టకు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు స్థానిక శాసనసభ్యుడు కడియం శ్రీహరి, పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, దొంతి మాధవరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తదితరులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

# కరెంట్ లేదని ట్విట్ చేస్తే.. కనీస విచారణ లేకుండా బదిలీ!

**మొదటిపేజీ తరవాయి**

ఓ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. ఈ సభ సందర్భంగా ఎలాంటి విద్యుత్ అంతరాయం రాకుండా ఉండేందుకు అధికారులు ముందుజాగ్రత్తగా మరమ్మతులు చేపట్టారు. ఇందులో భాగంగా రెండు రోజుల ముందే ఆ ప్రాంత ప్రజలకు సమాచారం ఇచ్చారు. వాట్సాప్ మాధ్యమాల ద్వారా విద్యుత్ అంతరాయంపై విస్తృతంగా ప్రచారం చేశారు. సోమవారం ఉన్నతాధికారుల అనుమతితో 'లైన్ క్లియర్' తీసుకుని, చెట్లను తొలగించడంతో పాటు భవిష్యత్తులో అంతరాయం రాకుండా మరమ్మతులు పూర్తిచేశారు.

**ప్రత్యామ్నాయ సరఫరా చేసినా..**

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరంలో లైన్ క్లియర్ తీసుకున్నప్పుడు.. సాధ్యమైనంత వరకు వేరే మార్గం ద్వారా విద్యుత్ పునరుద్ధరించే అవకాశం ఉంది. ఆ విధంగా ఒకవైపు మరమ్మతులు చేస్తూనే, మరోవైపు ప్రత్యామ్నాయ మార్గంలో విద్యుత్ సరఫరాను కొనసాగించారు. ఈ క్రమంలో అదే ప్రాంతంలో ఉన్న బీటీఆర్ గ్రేటెడ్ కమ్యూనిటీకి సైతం కరెంట్ ఇచ్చారు. కానీ, అందులోని 14 విల్లాలకు బ్యాక్ ఫీడింగ్ అవకాశం లేకపోవడంతో ఆయా ఇళ్లకు సరఫరా నిలిచిపోయింది.

**ఒక్క ట్వీట్‌తో సరెండర్..**

తమ ప్రాంతంలో గంటల తరబడి కరెంట్ ఉండటం లేదంటూ బీటీఆర్ విల్లాలో రెండు నెలల క్రితం కొత్తగా వచ్చిన ఒక యజమాని సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదు చేశారు. అంతే, కనీస విచారణ లేకుండా సదరు ఏఈని కార్పొరేట్ కార్యాలయానికి సరెండర్ చేశారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు ఓ అధికారి తన విధులను సక్రమంగా నిర్వర్తించడమే ఇక్కడ ఆయన పాలిట శాపంగా మారింది.

**వాస్తవం చెప్పినా చర్యలు తప్పలేదు..**

మహేశ్వరం ఏఈపై ట్వీట్ ద్వారా వచ్చిన ఫిర్యాదుతో సీఎంఓ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ దశలో ఆ అధికారిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. అయితే, ఆ సర్కిల్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని.. 'ఏఈ తప్పు చేయలేదని, సీఎం సభలో అంతరాయం రావొద్దనే ఉద్దేశంతో తమ అనుమతితోనే లైన్ క్లియర్ తీసుకున్నారని' వాస్తవాలు వివరించారు. అయినా సరే, అది సీఎంఓ అధికారుల ఆదేశం కాబట్టి వేటు తప్పదని ఉన్నతాధికారులు తేల్చిచెప్పారు. విధి నిర్వహణలో నిబద్ధతగా పనిచేసిన అధికారిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది.

# ఆదాయానికి మించి 300శాతం ఆస్తులు!

**మొదటిపేజీ తరువాయి**

పాటు ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లు సహా మొత్తం 9 చోట్ల ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా నగదుతో పాటు, కిలోల కొద్దీ బంగారం, బంగారు బిస్కెట్లు, పలు చోట్ల కొనుగోలు చేసిన భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**రూ. 65 లక్షల నగదు, భారీగా ఆస్తులు..**

మియాపూర్‌లోని మోహన్ నాయక్ నివాసంలో జరిపిన సోదాల్లో ఎలాంటి లెక్కలు చూపని రూ. 65 లక్షల నగదు లభించిందని ఏసీబీ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. దీనికి తోడు నిజామాబాద్‌లో భారీగా వ్యవసాయ భూములు, హైదరాబాద్ నగరంలో అనేక చోట్ల ప్లాట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. కాగా, వీటి విలువ రూ.200కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరో మూడేళ్ల సర్వీస్ ఉన్న ఈ అధికారిపై గతంలో అనేక ఆరోపణలు రావడంతోనే పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించినట్లు డీఎస్పీ స్పష్టం చేశారు. సదరు అధికారిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

**మొదటిపేజీ తరువాయి**

ప్రోక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా పంట సాగవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ ఆబద్దాలేనని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళా సంఘాల అకౌంట్‌లో నగదు వేస్తున్నామని చెప్పారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.170 కోట్లు చెల్లించామని వివరించారు.

8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కూడా కొనుగోలు చేశామని తెలిపారు. క్వింటాకు రూ.1000 నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత బాధ్యతగా కొనుగోలు చేయలేదని చెప్పారు. భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలని దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య అధికంగా ఉందన్నారు.

తెలంగాణలో ప్రస్తుతం ఉన్న స్టోరేజ్ సరిపోవడం లేదన్నారు. బుధవారం మేడిగడ్డలో ముందు బ్యారేజీల టెస్టింగ్ పక్రియపై సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ మూడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎసఏ చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయని ఎన్‌డీఎసఏ స్పష్టం చేసిందన్నారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు. రబీ, ఖరీఫ్ సీజన్ కలిపి 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని.. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డ్ అని తెలిపారు. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి రూ.35,077 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని.. రైతులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ టార్గెట్ పెట్టిందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించిందని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఏపీలో 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వరిలో 61 శాతం తెలంగాణలోనే అవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించామని.. రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. బీజేపీ, బీఆరఎస్ ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని దుష్ప్రచారం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీరుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ.. తెలంగాణలో సేకరించినంతా ధాన్యం సేకరించలేదని తెలిపారు. అలాంటి బీజేపీ నేతలు ఇక్కడ యాత్రలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రతిపక్షాలు చెప్పేవి అన్ని అబద్ధాలేనని మండిపడ్డారు. ధాన్యం విషయంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని పదిసార్లు కలిశామని తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని కోరామని.. కానీ కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదని ప్రశ్నించారు. రైతులపై బీజేపీ వైఖరి స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా బాధ్యతగా ధాన్యం కొనుగోలు చేయలేదని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలనే అంశంపై.. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో హమాలీల సమస్య ఎక్కువగా ఉందని ప్రస్తావించారు. మోస్ట్ అడ్వాన్స్ మోడరైజేషన్ సిస్టం తేవాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో ఇప్పుడు ఉన్న స్టోరేజ్ సరిపోవట్లేదని తెలిపారు.

# మైనారిటీల ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి

జాబ్ మేళా మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ మేళాను హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ మెగా జాబ్ మేళా నిర్వహణకు కృషి చేసిన టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తోపాటు అన్ని విభాగాల అధికారులకు, భాగస్వామ్య సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లలో అమలుకాని అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. మైనారిటీ వర్గాల అభ్యున్నతి, సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు లక్ష ఉద్యోగ అవకాశాల కల్పన దిశగా కృషి చేస్తోందని, మైనారిటీల సంక్షేమ శాఖ, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ సమన్వయంతో మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు తదితర



అన్ని మైనారిటీ వర్గాల యువతకు సమానావకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఆఫర్ లెటర్ ఇవ్వడంతో తమ బాధ్యత ముగియదు.. అభ్యర్థి కంపెనీలో చేరే వరకు మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తాం.. యువతకు ఉపాధి కల్పించడం మా బాధ్యత, మా వాగ్దానం అని అజారుద్దీన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో నిజామాబాద్‌తోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇలాంటి మెగా జాబ్ మేళాలను నిర్వహించి మరింతమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

**నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

యువత విద్యతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న వివిధ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'టీజీఎంఎఫ్‌సీ ద్వారా అనేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి.. యువత ఈ అవకాశాలను వినియోగించుకుని తమ ప్రతిభను పెంపొందించుకోవాలి.. ఇంటర్వ్యూలలో పాల్గొని మంచి ఉద్యోగాలు సాధించాలి.. కృషి, పట్టుదల, నైపుణ్యాలే విజయానికి మార్గం' అని మంత్రి అన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మైనారిటీ గురుకులాల వైస్ చైర్మన్ ఫహీముద్దీన్ ఖురేషీ, మైనారిటీల సంక్షేమ శాఖ కార్యదర్శి బి.షఫీఉల్లా, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు.

**మెగా జాబ్ మేళా విశేషాలు**

మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ తన ఎంపానెల్డ్ ట్రైనింగ్ భాగస్వామ్య సంస్థల సహకారంతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించింది. ఈ మేళాలో 50 నుంచి 60 వరకు ప్రముఖ కంపెనీలు, హెచఆర్ ప్రతినిధులు పాల్గొని లాజిస్టిక్స్ అండ్ ఈకామర్స్, రిటైల్ అండ్ హాస్పిటాలిటీ, ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్, మాన్యుఫాక్చరింగ్ అండ్ అసెంబ్లీ, ఆటోమొబైల్ అండ్ మొబిలిటీ, నిర్మాణమౌలిక వసతులు, ఐటీఈఎస్/బీపీఓ, కార్పొరేట్ అడ్మినిస్ట్రేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్ అండ్ హెల్త్‌కేర్, మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్‌లలో ఉద్యోగావకాశాలు కల్పించాయి. సుమారు 20 శిక్షణ సంస్థలు కూడా పాల్గొన్నాయి. గతంలో శిక్షణ పొందిన విద్యార్థులు, ప్రస్తుతం శిక్షణ పొందుతున్న అభ్యర్థులు కూడా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 2,000 మంది మైనారిటీ యువత ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఉద్యోగ అవకాశాలతోపాటు కెరీర్ కౌన్సెలింగ్ సేవలు, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల నమోదు ప్రక్రియ కూడా నిర్వహించారు.

## మహిళలు ఎదుగుతుంటే ఓర్వలేని బీఆరఎస్

**హైదరాబాద్,జూన్9 సిరి న్యూస్:**

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని కాంగ్రెస్ సర్కార్ కోరుకుంటే బీఆరఎస్ ఏడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. మహిళలు ఎదిగితే బీఆరఎస్ ఓర్వలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఫ్రీ బస్ స్కీమ్ తీసుకొస్తే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని బీఆరఎస్ పై ఫైర్ అయ్యారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ప్రభుత్వం మహిళా శక్తి సభ నిర్వహించింది. మంత్రి సీతక్క ఈ సభకు హాజరై ప్రసగించారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని తెలిపారు. రూ.2 వేల కోట్ల వడ్డీ డబ్బులను ప్రభుత్వమే చెల్లింస్తుదని చెప్పారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మూడు వేలకు పైగా మహిళా సంఘాలకు ఐకేపీ సెంటర్లు ఇచ్చామని.. వీటి ద్వారా ఆడబిడ్డలకు గతేడాది రూ.159 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో చదువుకోని 12 లక్షల మంది మహిళలకు చదువు చెప్పిస్తున్నామన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా మహిళా సంఘాల్లో చేర్చుతున్నామని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయంగా తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచానికి చూపిస్తున్నామని అన్నారు.

# భారీ వర్షాలపై మంత్రి పొన్నం సమీక్ష

- **అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితుల ఆరా**
- **సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశం**
- **వర్షాకాలానికి ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని సూచన**

**హైదరాబాద్, జూన్ 9 సిరి న్యూస్**

హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కారణంగా ఏర్పడిన పరిస్థితులపై హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్, సిటీ పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌లతో ఫోన్‌లో మాట్లాడి నగరంలోని పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు.

తక్కువ సమయంలో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో మోకాళ్ల లోతు వరకు వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారని తెలిపారు. భారీ వర్షాలకు తోడు ఈదురుగాలులు వీయడంతో పలు ప్రాంతాల్లో చెట్లు కూలిపోవడం, విద్యుత్ తీగలు తెగిపడిన ఘటనలపై మంత్రి ఆరా తీశారు. విద్యుత్ షాక్‌తో ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు సమాచారం అందడంతో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

కూలిన చెట్లు, తెగిన విద్యుత్ తీగలను వెంటనే తొలగించి సహాయక చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జీహెచ్‌ఎంసీ, హైడ్రా, పోలీస్, విద్యుత్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, రెవెన్యూ శాఖలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రజల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# నీటిపారుదల భూముల్లో సౌర విద్యుత్‌కు ప్రాధాన్యం

**హైదరాబాద్, జూన్9 సిరి న్యూస్**

రాష్ట్రంలోని నీటిపారుదల శాఖకు చెందిన భూములు, జలాశయాలు, కాలువలను సౌర విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే దిశగా కార్యాచరణ చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జలసౌధలో నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. నీటిపారుదల శాఖ కేవలం ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణకే పరిమితం కాకుండా సొంత విద్యుత్ వనరులను సృష్టించుకునే దిశగా ముందడుగు వేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా శాఖకు చెందిన భూములు, కాలువలపై సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎత్తిపోతల పథకాలు, ఇతర నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణకు భారీ స్థాయిలో విద్యుత్ వ్యయం అవుతోందని పేర్కొన్న మంత్రి, దీర్ఘకాలికంగా విద్యుత్ ఖర్చులను తగ్గించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచేందుకు సౌర విద్యుత్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల అవకాశాలను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతిపాదనల రూపకల్పన కోసం శాఖ సాంకేతిక నిపుణుల సేవలను వినియోగించుకోవాలని, అవసరమైతే బయటి నిపుణ సంస్థల సహకారం కూడా తీసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న అధ్యయనాలు, ప్రజెంటేషన్ల ఆధారంగా ఆలస్యం లేకుండా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటిపారుదల భూమిపై సౌర విద్యుత్ ప్రాజెక్టులకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఇతర ఆదాయ వనరులపై తర్వాత దృష్టి పెట్టాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 16 జలాశయాల వద్ద నిర్వహించిన సాధ్యతా అధ్యయనాల ప్రకారం, అనుకూల ప్రాంతాల్లో కేవలం 10 శాతం విస్తీర్ణాన్ని వినియోగించినా 6 వేల నుంచి 7 వేల మెగావాట్ల వరకు సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సృష్టించే అవకాశం ఉందని అధికారులు వివరించారు. మంజీరా, సింగూరు వంటి జలాశయాల్లో తేలియాడే సౌర విద్యుత్ ప్రాజెక్టుల అవకాశాలను కూడా పరిశీలించాలని మంత్రి ఆదేశించారు.

# ప్రజా నమ్మకమే ఈ ప్రభుత్వ బలం

**ఖమ్మం, జూన్9 సిరి న్యూస్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తోందని, ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం, విశ్వాసానికి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' విజయవంతం కావడమే నిదర్శనమని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రఘురామ్ రెడ్డితో కలిసి ఖమ్మంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ జూలై 12 నాటికి పూర్తి కాబోతోందని వెల్లడించారు.

**14 క్లస్టర్లలో వెల్లువెత్తిన జనసందోహం.. 24వేల పై దరఖాస్తులు**

నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా వర్గీకరించి గత 25 నుండి 30 రోజులుగా ప్రజల వద్దకే ప్రభుత్వం అనే నినాదంతో ప్రజా దర్బార్ నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. సోమవారంతో ఆఖరి విభాగం పూర్తయిందని, ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 25వేల మంది ప్రజలను తాను వ్యక్తిగతంగా కలిసి వారి సమస్యలను కళ్లారా చూసి, చెవులారా విన్నానని పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి 24వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 11వేలు, ఆసరా పింఛన్ల కోసం 5,200 అర్జీలు అందినట్లు వివరించారు. అలాగే గృహజ్యోతి పథకం దరఖాస్తులతోపాటు అంతర్గత రహదారులు, మురుగు కాల్వలు, తాగునీరు వంటి స్థానిక సమస్యలపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున వినతులు సమర్పించారని చెప్పారు.

**సాదాబైనామాల సమస్యకు శాశ్వత పరిష్కారం**

గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చే ముందు సాదాబైనామాల అప్‌లోడ్‌కు అవకాశం ఇచ్చి ఆ తర్వాత చట్టంలో చేర్చకుండా రైతులను గాలికి వదిలేసిందని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 9.26లక్షల సాదాబైనామా దరఖాస్తుల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రిమండలి నిబంధనలను సవరించిందని తెలిపారు. గతంలో భూమి అమ్మిన వారి సమ్మతి కూడా కావాలనే నిబంధన ఉండేదని, కానీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అమ్మిన వారి సమ్మతి అవసరం లేకుండా నిబంధనలు మార్చామని చెప్పారు. ఇప్పటికే ఐదున్నర లక్షల దరఖాస్తులను గుర్తించి నోటీసులు ఇచ్చామని, మిగిలిన వాటికి మరో 15 రోజుల్లో నోటీసుల ప్రక్రియ పూర్తవుతుందని, చట్టప్రకారం 30 రోజుల నోటీసు గడువు తర్వాత అర్హులైన అన్ని సాదాబైనామాలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

**డిజిటల్ సర్వే.. సాగులో ఉన్న వారికే భూమి పట్టాలు**

తరతరాలుగా భూమి సాగులో ఉన్నా పట్టా పుస్తకాలు రావట్లేదని ఆవేదన చెందుతున్న రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి ఆధునిక భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం (కాకరవాయి)లో ఇప్పటికే ఈ సర్వే విజయవంతంగా పూర్తయిందన్నారు. క్షేత్ర స్థాయిలో సాగులో ఉన్న వారికే పట్టా పుస్తకాలు ఇస్తూ లేని వారివి రద్దు చేసే చట్టాన్ని తెచ్చామని, ప్రజా దర్బార్‌లో వచ్చిన 4,300 భూ సమస్యల దరఖాస్తుల్లో దాదాపు 2,300 అప్లికేషన్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా త్వరలోనే పరిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ అవసరాల కోసం కొంత భూమి సేకరిస్తే ఆ సర్వే నెంబర్ మొత్తం నిషేధిత జాబితాలో పెట్టే పాత విధానాన్ని సవరించి పట్టా భూములను ఆ నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను దాదాపు పూర్తి చేశామన్నారు.

**ప్రతిపక్షాల బురదజల్లే రాజకీయాలను తిప్పికొట్టిన ఓటర్లు**

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజాప్రతినిధులు, పదేళ్లు దొర పాలన సాగించిన మాజీ మంత్రులు రాజకీయ దురుద్దేశంతో, స్వలాభం కోసం ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని, వారి మాటల్లో ఎలాంటి నిజం లేదని మంత్రి కొట్టిపారేశారు. ప్రతిపక్షాల విమర్శల్లో ప్రజలకు ఉపయోగపడే న్యాయమైన అంశాలు ఉంటే పంతాలకు పోకుండా తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజా దర్బార్‌కు కాంగ్రెస్ శ్రేణులు మాత్రమే కాక అన్ని పార్టీల పేదలు ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో వచ్చారని మంత్రి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికలు ఏవైనా సరే ఓటరు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు.

**నిర్ణీత కాలపరిమితిలోగా గృహాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు**

ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి అధికారులను విభజించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కనీసం 45 రోజుల సమయం పడుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన వారి దరఖాస్తులను విడతలవారీగా అందజేస్తామని, అలాగే ఇళ్ల స్థలాల కోసం 1,500 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించామని, ఎక్కడైతే నివాసానికి యోగ్యమైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో వాటిని సేకరించి కొద్ది రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.




# జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు బండి సంజయ్ దూరమా?

**హైదరాబాద్, జూన్ 9 సిరి న్యూస్:**

రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ బీజేపీలో మరో ఆసక్తికర చర్చ సాగుతోంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ దూరంగా ఉండబోతున్నారా? గత ఎన్నికల్లో పార్టీ విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఆయన ఈసారి ఏ బాధ్యతలు చేపడతారన్న అంశంపై కమలం పార్టీలో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

పదవీకాలం ముగిసిన మున్సిపల్ కార్పొరేషన్లు, వివిధ కారణాలతో వాయిదా పడిన మున్సిపాలిటీలకు త్వరలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. పాత గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లు, వరంగల్, ఖమ్మం మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించే అవకాశాల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించాయి. బీజేపీ కూడా గ్రౌండ్ స్థాయిలో కార్యాచరణకు శ్రీకారం చుట్టింది.

గత జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీ ఊహించని స్థాయిలో సీట్లు గెలుచుకుని ప్రధాన రాజకీయ శక్తిగా ఎదిగింది. ఆ సమయంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ చేపట్టిన ప్రచారం, ఆయన ప్రసంగాలు పార్టీకి భారీగా కలిసొచ్చాయని కేడర్ ఇప్పటికీ భావిస్తోంది. అనంతరం జరిగిన వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ మంచి ఫలితాలు సాధించడంలో బండి పాత్ర కీలకమనే అభిప్రాయం ఉంది.

అయితే ప్రస్తుతం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. బండి సంజయ్ ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షుడు కాదు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీజేపీకి నలుగురు ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు వంటి నేతలు ఉండటంతో జీహెచ్‌ఎంసీ ఎన్నికల ప్రచార బాధ్యతలు వారిపైనే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

పార్టీలోని కొందరు నేతలతో బండి సంజయ్‌కు సన్నిహిత సంబంధాలు లేకపోవడం, స్థానిక రాజకీయ సమీకరణాలు కూడా ఆయన ప్రచారంపై ప్రభావం చూపే అవకాశముందని చర్చ జరుగుతోంది. ఈ కారణాలతో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల ప్రచారంపై ఆయన పెద్దగా ఆసక్తి చూపడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అయితే వరంగల్ ఎన్నికల విషయంలో మాత్రం బండి సంజయ్ ప్రత్యేక ఆసక్తి కనబరుస్తున్నట్లు సమాచారం. వరంగల్ బాధ్యతలు అప్పగిస్తే పూర్తిస్థాయిలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పార్టీ పెద్దలకు సంకేతాలు ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బండి సంజయ్‌కు పార్టీ ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తుందన్న అంశం ఇప్పుడు బీజేపీ కేడర్‌లో ఆసక్తికర చర్చగా మారింది.

# మల్కాజ్‌గిరి కార్పొరేషన్ భవన నిర్మాణానికి హైకోర్టు బ్రేక్

**హైదరాబాద్, జూన్9 సిరి న్యూస్9**

మల్కాజ్‌గిరి కార్పొరేషన్ భవన నిర్మాణానికి అనూహ్యంగా బ్రేక్ పడింది. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన చేసిన ఈ భవన నిర్మాణం చేపట్టవద్దని హైకోర్టులో మొత్తం ఐదు రిట్ పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఆయా రిట్ పిటిషన్లపై రాష్ట్ర హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. పిటిషనర్ల వాదనలు విన్న అనంతరం, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ భవన నిర్మాణంపై 'స్టేటస్ కో' ఆదేశించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అక్కడ ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టడానికి వీల్లేదని ధర్మాసనం పేర్కొంది. ఈ వివాదానికి సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం, కేసు తదుపరి విచారణను జూలై 7న వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. దీంతో సీఎం శంకుస్థాపన చేసిన కొద్ది రోజులకే కోర్టు స్టేటస్ కో విధించడంతో మల్కాజ్‌గిరి కార్పొరేషన్ భవన నిర్మాణంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది

# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై రేవంత్ ఆగ్రహం

- **బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శ**
- **న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం**

**హైదరాబాద్, జూన్9 సిరి న్యూస్**

మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది బీజేపీ పన్నిన కుట్రేనని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రత్యర్థులను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. 'వోట్ చోరీ', 'ఎస్ఐఆర్' తర్వాత ఇప్పుడు బీజేపీ 'సీట్ చోరీ'కి పాల్పడుతోందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, అయినప్పటికీ ఆమె నామినేషన్‌ను తిరస్కరించడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు. ఈ అంశంపై కాంగ్రెస్ నాయకత్వం స్పందించేందుకు ప్రయత్నిస్తే కూడా అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. జైరాం రమేష్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్‌ను కలిసేందుకు వెళ్తే అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచే పరిస్థితి లేకపోవడంతోనే కుట్రపూరితంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన ప్రత్యక్ష దాడి అని, ప్రజల గొంతుకలను అణచివేసే చర్య అని విమర్శించారు. ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చీకటి రోజుగా నిలిచిపోతుందని పేర్కొన్న ఆయన, ఈ ఘటనను ప్రతి పౌరుడు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ వ్యవహారంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.




## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.

**కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి వినతి.**



**రామాయంపేట, జూన్ 9 (సిరి న్యూస్)**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు వినతిపత్రం చేశారు. జిల్లాలో ఇంకా ధాన్యం కొనుగోలు పూర్తి కావడం లేదని వెంటనే స్పందించి పూర్తి చేయాలని తెలిపారు. చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామంలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగడం లేదని తెలిపారు. రానున్న వర్షాకాలంలో సకాలంలో విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. సబ్ స్టేషన్ ల వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి సకాలంలో నిరవధికంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, బట్టి ఉదయ్, అంజి రెడ్డి,కిష్టన్న, దోతి నారాయణ, సాంబశివరావు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## విద్యకు ప్రోత్సాహం...

**జూన్ 20న 500 మంది ప్రతిభావంతుల సత్కారం**


**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 9 (సిరి న్యూస్):**

విద్యార్థుల్లో పోటీ తత్వం, ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో పటాన్చెరు నియోజకవర్గంలోని పదో తరగతి ప్రతిభావంతులను ఈ నెల 20న ఘనంగా సత్కరించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది విద్యార్థులకు సైకిళ్లు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు.మంగళవారం పటాన్చెరు క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు పరీక్షల సమయంలో మానసిక ధైర్యం కల్పించేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, పరీక్షా సామగ్రి అందిస్తున్నామని తెలిపారు. ఫలితాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించేలా ప్రేరణ కల్పించాలన్నదే లక్ష్యమన్నారు.నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి పురస్కారాలు అందజేయనున్నట్లు చెప్పారు. జూన్ 20న ఉదయం 10 గంటలకు పటాన్చెరు మైత్రి మైదానంలో జరిగే కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లిన వివోఏలు





**వెల్దుర్తి, జూన్ 09,(సిరి న్యూస్:)**

వెల్దుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళ సమాఖ్య వివోఏలు పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత రెడ్డి నిర్వహించె సభకు మంగళవారం హైదరాబాద్ తరలి వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో మహిళా సంఘానికి ఆర్టీసీ బస్సులను ఇవ్వడం జరిగింది. వెల్దుర్తి మండలానికి చెందిన మహిళా సమాఖ్య కు కూడ బస్సును ఇవ్వడం జరిగింది. మండలానికి కేటాయించిన బస్సును ఆర్టీసీకి ముఖ్యమంత్రి సమక్షంలో అధికారికంగా అప్పజెప్పేందుకు వివిధ గ్రామాలకు చెందిన వివోఏ లతో పాటు ఏపిఎం సుభాష్, సీసీలు విజయ లక్ష్మి , తరలి వెళ్లారు.

# విద్యారంగంలో జిల్లాను అగ్ర స్థానంలో నిలపాలి

- **విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలలోనే.**
- **ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించాలి.**
- **జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్మానాలు.**
- **S.S.C లో 560 ఆ పై మార్కులు సాధించిన ఉత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మాన సత్కార ప్రశంసలు.**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్, జూన్ 09(సిరి న్యూస్)**

విద్యారంగంలో మెదక్ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో గత సం: పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. విద్యారంగంలో జిల్లా ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు.సమాజంలో వ్యక్తినీ ఉన్నతమైన స్థాయిలో నిలపాలంటే విద్య ద్వారానే సాధ్యం అయితుందన్నారు. విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన ఐఐటిలలో స్థానాన్ని పొందడానికి,ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించాలన్నారు.విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలు అధిరోహించి భవిష్యత్తులో మంచిస్థాయిలో ఉండాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, 560 ఆపై మార్కులు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని, ఎగ్జిక్యూటివ్ ఫైల్ , డిక్షనరీ మరియు పెన్స్ ని అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏఎం ఓ సుదర్శన మూర్తి, కరుణాకర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు , సహాయ గణాంక అధికారి నవీన్ , ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎమ్మార్పీలు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# గీతంలో 'తల్లి పేరిట ఒక మొక్క' కార్యక్రమం

- **మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు మద్దతు తెలిపిన విద్యార్థులు, అధ్యాపకులు**

**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 9 (సిరి న్యూస్):**



దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'తల్లి పేరిట ఒక మొక్క' (ఏక్ పేడ్ మా కే నామ్) కార్యక్రమంలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ క్యాంపస్లో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, జీవావరణ స్పృహ పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్తో పాటు వివిధ స్కూళ్ల అధిపతులు, విభాగాధిపతులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు.వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో, జీవవైవిధ్య పరిరక్షణలో, సుస్థిర జీవన విధానాన్ని ప్రోత్సహించడంలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. తల్లుల గౌరవార్థం మొక్కలు నాటడం ద్వారా ప్రకృతి పట్ల బాధ్యత, ప్రేమ, సంరక్షణ భావనలను పెంపొందించవచ్చన్నారు.పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు గీతం విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయంలో పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంలో కూడా దోహదపడిందన్నారు.

# బూత్ స్థాయిలో సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

- **ఆదర్శ్ రెడ్డి**
- **బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదుపై అవగాహన సమావేశం**

**రామచంద్రాపురం, జూన్ 9 (సిరి న్యూస్):**

బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్లో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు.ప్రతి బూత్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగంపై అవగాహన ఉన్న యువతతో పాటు బూత్ కోఆర్డినేటర్లను భాగస్వామ్యం చేసి ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి కూడా సభ్యత్వ నమోదు ఉపయోగపడుతుందని తెలిపారు. బూత్ స్థాయిలో ఓటర్ల వివరాల పరిశీలన ద్వారా డూప్లికేట్, మరణించిన మరియు ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లను గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, పరమేష్ యాదవ్, గోవింద్ యాదవ్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు

# నేడు మెదక్ లో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

**మెదక్ ప్రతినిధి, మే09(సిరి న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కే. కేశవరావు ఆధ్వర్యంలో కమిటీని నియమించడం జరిగిందనిమెదక్ జిల్లా ఉద్యమ జేఏసీ సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది.మంగళవారం మెదక్ లో సమన్వయ కమిటీ నేతలు విలేకర్లతో మాట్లాడారు.మెదక్ జిల్లాలో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం కోసం బుధవారం సాయంత్రం ఐదు గంటలకు టీఎన్జీవో భవన్ మెదక్లో సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడంలో తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారిని,శారీరక వికలాంగులైన వారిని,కేసులు



నమోదైన వారిని,జైలు నిర్బంధించబడిన వారిని,రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడానికి ఏర్పాటు చేసుకున్న ప్రాతిపదిక అన్నారు.కానీ తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,కార్మికులు సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొని తెలంగాణ సాధించుకున్నారని గుర్తుచేశారు.మెదక్ జిల్లాలో జరిగిన అన్ని కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొన్న వారందరి ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని బుధవారం జరిగే సమావేశంలో మెదక్ మండలం,, పట్టణం,హవేలీ ఘణపురం,పాపన్నపేట కొల్చారం,వెల్దుర్తి మండలాలలో పనిచేసిన ఉద్యమకారులందరూ సాయంత్రం 5 గంటలకు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో జరిగే సమావేశంలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశం లో మెదక్ జిల్లా ఉద్యమ జేఏసీ సమన్వయ కమిటీ సభ్యులు బి,కొండల్ రెడ్డి , సడిమెల యాదగిరి, కంది, శ్రీనివాస్ రెడ్డి ,శంకర్ దయాల్ చారి, బొందుగుల నాగరాజు, పీడీ ఆనందం, భూపాల్ రెడ్డి, కుమార్ మామిడి, బొమ్మల మైసయ్య, ఆకుల పెంటయ్య, కంది శ్రీనివాస్ రెడ్డి, సత్యం మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 62 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- **గుమ్మడిదల తహసీల్దార్కు మంబాపూర్ గ్రామస్తుల వినతి**

**గుమ్మడిదల, జూన్ 9( సిరి న్యూస్):**

మంబాపూర్ గ్రామానికి చెందిన 62 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను అందజేసి న్యాయం చేయాలని కోరుతూ బాధితులు మంగళవారం గుమ్మడిదల తహసీల్దార్ పరమేశంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 8లో ఉన్న 72.18 ఎకరాల భూమిని పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి, ప్రభుత్వం గతంలో ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలాలను లబ్ధిదారులకు అప్పగించాలని కోరారు. ప్రస్తుతం ఆ భూమికి సంబంధించి పూర్తి స్థాయి సర్వే జరగకపోవడంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.సంబంధిత అధికారులు భూమిని సమగ్రంగా సర్వే చేసి సరైన హద్దులు కేటాయించి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలను కేటాయించాలని వారు కోరారు.



ప్రభుత్వం కేటాయించిన భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి ఆక్రమణలను అరికట్టడంతో పాటు భూమిని రక్షించే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.అదేవిధంగా, భూమిపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షణ చేపట్టి, లబ్ధిదారుల హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి, అర్హులైన 62 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను అందజేసి న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలి

- కబ్జా భూములను ప్రజా అవసరాలకు వినియోగించాలి
- తహసీల్దార్‌కు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల వినతి
- బొంతపల్లిలో ప్రభుత్వ భూముల సర్వేకు డిమాండ్



**గుమ్మడిదల, జూన్ 9( సిరి న్యూస్):**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, ఆ భూములను ప్రజా అవసరాల కోసం వినియోగంలోకి తీసుకు రావాలని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు గుమ్మడిదల తహసీల్దార్ పరమేశంకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో రోజురోజుకూ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వ భూములు అత్యంత అవసరమని పేర్కొన్నారు. అయితే బొంతపల్లి గ్రామ శివారులోని పలు పరిశ్రమలు ప్రభుత్వ భూములను ఆక్రమించి వినియోగిస్తున్నట్లు ఆరోపించారు. అదేవిధంగా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కేటాయించిన అసైన్‌మెంట్ భూములను కొందరు వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు, విక్రయాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అసైన్‌మెంట్ భూములను అమ్మడం, కొనుగోలు చేయడం చట్టరీత్యా నిషేధం అయినప్పటికీ కొందరు వ్యక్తులు తెలిసీ తెలియక ఇటువంటి లావాదేవీలు నిర్వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి అక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు శివారులో ఉన్న మేలకుంట చెరువుకు సంబంధించిన ప్రభుత్వ భూమిని పరిశ్రమ ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. సంబంధిత భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూముల హద్దులను గుర్తించి, ఆక్రమణలను తొలగించి ప్రజా అవసరాల కోసం వినియోగంలోకి తీసుకురావాలని తహసీల్దార్‌ను కోరారు. ప్రజలకు అవసరమైన రహదారులు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వ భూములు ఉపయోగపడతాయని, అందువల్ల ఆక్రమణలకు గురైన భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రమేష్, రాజిరెడ్డి, కిషన్, సంజీవరెడ్డి, చక్రపాణి, రాజశేఖర్, మురళి, కుమార్ గౌడ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో బడిబాట విజయవంతం చేద్దాం

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యాచరణ
- ఇంటింటా ప్రచారంతో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు
- నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలతో ప్రభుత్వ విద్యాసంస్థలపై విశ్వాసం పెంపొందిద్దాం

**గుమ్మడిదల, జూన్ 9 (సిరి న్యూస్):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడంతో పాటు ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ఆదర్శ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు వివిధ వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు వివరించేందుకు ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేయాలని తల్లిదండ్రులను కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన వంటి అనేక సౌకర్యాలను కల్పిస్తున్నారు.

**ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ – నాణ్యమైన బోధనకు ప్రభుత్వం ప్రాధాన్యం**

ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ముందుగానే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన అందించేందుకు ప్రతి సబ్జెక్టుపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత మెరుగుపరిచారు. మండల, జిల్లా పరిషత్ పాఠశాలలు పనిచేస్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థుల అభ్యాస స్థాయిని గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధన అందించే విధానాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసం, అభ్యాసన సామర్థ్యం, మానసిక స్థితిని అర్థం చేసుకుంటూ విద్యాబోధన అందించే సామర్థ్యం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

**సమగ్రాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలే వేదిక**

ప్రభుత్వ పాఠశాలలు కేవలం విద్యాబోధనకే పరిమితం




కాకుండా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదపడే కేంద్రాలుగా మారుతున్నాయి. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, శాస్త్రీయ ఆలోచనల పెంపు, నైతిక విలువల బోధన వంటి అంశాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి సహకరించాలని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పిలుపునిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు సమాజంలో విద్యా ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సమగ్ర అభివృద్ధికి అనుకూల వాతావరణం లభిస్తుందనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించి బడిబాట కార్యక్రమానికి సహకరించాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

# హిందూ సమాజ ఐక్యతే ధర్మ పరిరక్షణకు బలమైన పునాది

**అమోగ్ దేశపతి**

**గుమ్మడిదల, జూన్ 9( సిరి న్యూస్):**






హిందూ ధర్మానికి ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని, సనాతన విలువలను పరిరక్షించేందుకు హిందువులందరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని రిఫ్లెక్షన్ గ్రూప్ ఆఫ్ చానల్స్ అధినేత అమోగ్ దేశపతి అన్నారు. మండల కేంద్రం గుమ్మడిదలలో సోమవారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ సమాజంలో ఏకాత్మతా భావం, స్వధర్మం పట్ల అంకితభావం, సేవా తత్వం, సామాజిక బాధ్యత వంటి విలువలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ ధర్మం విశ్వమానవాళికి శాంతి, సహనం, సోదరభావం, సేవా దృక్పథాన్ని అందించిందని పేర్కొన్నారు. ఈ విలువలను భావితరాలకు అందించేందుకు దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో కులాలు, భాషలు, ప్రాంతాలు, రాజకీయ భేదాలకు అతీతంగా హిందువులందరూ ఒకే వేదికపైకి వచ్చి ధర్మ పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వ సంరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. హిందూ సమాజం సంఘటితంగా ఉంటేనే ధర్మంపై వచ్చే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోగలమని అన్నారు. హిందూ సమ్మేళనాలు కేవలం సమావేశాలు మాత్రమే కాకుండా సమాజంలో చైతన్యం నింపే వేదికలుగా నిలుస్తున్నాయని, యువతలో దేశభక్తి, సంస్కృతి పట్ల గౌరవం, సేవా స్ఫూర్తిని పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పీ ప్రాంత ఉపాధ్యక్షురాలు కవి సునీతరామ్మోహన్‌రావు, ప్రాంత ప్రధాన కార్యదర్శి, జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్యాత్మిక నేత సూర్యనారాయణమూర్తి, హిందూ సమ్మేళన సమితి మండల సమన్వయకర్త జైపాల్‌రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, గ్రామ దేవాలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్‌రెడ్డి, ఆధ్యాత్మికవేత్త బ్రహ్మం, స్థానిక కౌన్సిలర్లు, హిందూ సంస్థల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# మండల టాపరును అభినందించిన కలెక్టర్ ప్రతిమ సింగ్

**వెల్దుర్తి, జూన్ 09, (సిరి న్యూస్):**

పదో తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ను అలాగే మండలంలో అత్యధిక మార్కులు సాధించిన అక్షయను, జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు పాల్గొన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించడం ఎంతో ఆనందదాయకమైన గర్వకారణమైన విషయం అని విద్యార్థిని అక్షయ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య జరిగిన సన్మానం పాఠశాలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. ఈ విజయం ఒక్కరోజులో సాధించినది కాదు. సాంబయ్య సమర్థ నాయకత్వం, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ అద్భుత విజయానికి పునాది వేశాయి అని మండల ప్రజలు అభినందిస్తున్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా సన్మానం అందుకోవడం సాంబయ్య విద్యాసేవలకు లభించిన గొప్ప గౌరవం. పాఠశాల ప్రతిష్ఠను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి, వెల్దుర్తి మండలానికి మంచి పేరు తీసుకు వచ్చిన సాంబయ్య కు అభినందనీయులు. ఈ సన్మానం భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించేందుకు పాఠశాల కుటుంబానికి ప్రేరణగా నిలుస్తుంది.అదే విధంగా మండలంలో పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండల టాపర్‌గా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అక్షయకు సన్మానం జరగడం ఎంతో గర్వకారణం. కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్ చేతుల మీదుగా అక్షయ సన్మానం పొందడం ఆమె కృషికి, పట్టుదలకు దక్కిన గొప్ప గుర్తింపు. సాధారణ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ అసాధారణ ప్రతిభను ప్రదర్శించిన అక్షయ, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది అని ఉపాధ్యాయుల బృందం ఆనందం వ్యక్తం



చేశారు.ఈ విజయానికి అక్షయ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అందించిన ప్రోత్సాహం ఎంతో విలువైనది. ముఖ్యంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యా ప్రమాణాలను మరోసారి ఈ విజయం చాటిచెప్పింది అని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,ఖదీర్ పాషా, విజయ్ మోహన్ రాజ్,, అర్చన, జయసుధ శైలజ, సృజన,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విజేత భవానికి సత్కారం..

**అభినందించిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**



**రామచంద్రాపురం, జూన్ 9 (సిరి న్యూస్):**

అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం సాధించిన భారతి నగర్ డివిజన్‌కు చెందిన క్రీడాకారిణి కుమారి భవానిని మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఘనంగా సత్కరించారు.భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీకి చెందిన భవాని, బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఆసియా ఆధ్వర్యంలో థాయిలాండ్‌లోని బ్యాంకాక్, పట్టాయా నగరాల్లో నిర్వహించిన ఇండియా–థాయిలాండ్ టెస్ట్ సిరీస్ (మెన్ & ఉమెన్) 2025–26 పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచారు.ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ భవాని సాధించిన విజయం భారతి నగర్ డివిజన్‌తో పాటు తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ భవానిని శాలువాతో సత్కరించి అభినందించారు

# సిగాచి బాధితులకు న్యాయం చేయండి..

**కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి: నరసింహా రెడ్డి**

**కార్మికుల సమస్యలపై మంత్రికి వినతిపత్రం**

**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 9 (సిరి న్యూస్):**



సంగారెడ్డి జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ, పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొల్కూరి నరసింహ రెడ్డి కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా పరిపాలనా స్థాయి సమావేశానికి హాజరైన మంత్రిని శాలువాతో సన్మానించిన అనంతరం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు బకాయి పరిహారం వెంటనే చెల్లించాలని, గాయపడిన వారికి పరిహారం పెంచాలని కోరినట్లు తెలిపారు. అలాగే సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ కార్యాలయ భవనానికి స్థలం కేటాయించడంతో పాటు కార్మికుల హౌసింగ్ సొసైటీలకు గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వ భూములను కేటాయించాలని మంత్రిని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అశోక్, ఐఎన్టీయూసీ నాయకులు రాజేందర్ రెడ్డి, సుందర్, శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా టెండర్ల ప్రక్రియ

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్,జూన్ 09(సిరి న్యూస్)**

టెండర్ల ప్రక్రియ పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ నగేష్ స్పష్టం చేశారు.మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ నగేష్ చైర్మన్ గా మెదక్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్స్ , కాలేజీలలో 2026– 27 సంవత్సరానికి గాను పండ్లు ,కూరగాయలు ,చికెన్, మటన్, శానిటేషన్ సిబ్బంది, క్యాటరింగ్ సంబంధించిన టెండర్లు జరిగినవి కార్యక్రమానికి ఆర్ సి ఓ వీరేశం ,డిసిఓ హరిబాబు అన్ని స్కూల్ కాలేజీల ప్రిన్సిపల్లు , కమిటీ సభ్యులు టెండర్ దారులు హాజరు కావడం జరిగింది.అన్ని టెండర్లను పారదర్శకంగా నిర్వహించామన్నారు.

# ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**మునిపల్లి, జూన్ 9 (సిరి న్యూస్):**



మునిపల్లి మండల పరిధిలోని ఐదు ప్రాథమిక పాఠశాలల్లో ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు టీఎస్ఎస్ లింగంపల్లి, కంకోల్,పెద్దగోపులారం,మునిపల్లి, బూసారెడ్డిపల్లి పాఠశాలల్లో ఈ నియామకాలు చేపడుతున్నారు.ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు నెలకు రూ.8,000, ఆయా పోస్టుకు రూ.6,000 వేతనం అందజేయనున్నారు.దరఖాస్తులను జూన్ 9 నుంచి జూన్ 13 వరకు స్వీకరిస్తారు.ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్‌తో పాటు ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ లేదా బాల విద్యా శిక్షణ అర్హతగా ఉండాలి.ఆయా పోస్టుకు 7వ తరగతి లేదా 10వ తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించారు. మెరిట్ మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి వెల్లడించారు. మండలంలోని అర్హులైన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఉద్యోగావకాశం..

**దరఖాస్తులకు ఆహ్వానం**

**13 పాఠశాలల్లో ఆయా, ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీ**

**రామచంద్రాపురం, జూన్ 9 (సిరి న్యూస్):**

రామచంద్రాపురం మండల పరిధిలోని ప్రభుత్వ ప్రీ–ప్రైమరీ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఆయా (AAYA), ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. మండలంలోని మొత్తం 13 ప్రీ–ప్రైమరీ పాఠశాలల్లో ఈ నియామకాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు జూన్ 9 నుంచి 13వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించవచ్చని అధికారులు తెలిపారు. స్థానిక అర్హతలు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.పిల్లలకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించడంతో పాటు పాఠశాలల్లో అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచేందుకు ఈ నియామకాలు చేపడుతున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాల కోసం మండల విద్యాధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# బడిబాట కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని

**జహీరాబాద్ జూన్ 9**



జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూర్ మంగళవారం రోజు ప్రో. జయశంకర్ బడిబాట కార్యక్రమం బాగంగా కొత్తూర్ (బి) గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి . ప్రియదర్శిని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మనేమ్మ గారు, గ్రామ సర్పంచ్ మహదేవి మల్లికార్జున్ గారు ఉప సర్పంచ్ మోసిన్ గారు మాట్లాడుతూ నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఇక్కడ పౌష్టిక భోజనం, విశాలమైన తరగతి గదులు, విద్యార్థులకు కరాటే క్లాసులు,IFB పానెల్ ద్వారా విద్యాబోధన, కంప్యూటర్ ల్యాబ్ మొదలైన సౌకర్యాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తూరు బి పాఠశాలలో ఉన్నాయి కనుక విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎరువుల స్టాక్ పాయింట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్, జూన్ 09 :**



ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా యూరియా, ఇతర ఎరువుల పంపిణీ జరిగేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా క్రాప్ బుకింగ్ కలిగి ఉన్న రైతులకే పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా నిర్ణీత పరిమాణంలో బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు. బ్యాక్ వాటర్ ఏరియాలోని భూములను ప్రభుత్వం భూసేకరణ జరిపి నష్టపరిహారం చెల్లించినందున, అలాంటి భూములలో పంటలు సాగు చేసే వారికి క్రాప్ బుకింగ్ చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పంట భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా క్రాప్ బుకింగ్ చేసుకునేలా చూడాలన్నారు.

కాగా, ఆయా గ్రామాలలో అంగన్వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తిస్తూ, త్వరితగతిన కేటాయించాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఎక్కడ కూడా స్థలం అందుబాటులో లేనందున నిధులు వెనక్కి మళ్ళిపోకుండా చొరవ చూపాలని అన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్) అమలుకు సంబంధించి బీ.ఎల్.ఓలు, బీ.ఎల్.ఏలకు ఆయా విడతలలో అందించనున్న శిక్షణ కార్యక్రమాలలో సహాయ ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రీ-మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ జన గణన ప్రక్రియ పక్కాగా జరిగేలా నిశిత పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, ఆయా మండలాల తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య**

**నారాయణపేట,09**



నారాయణపేట జిల్లా: జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై సంచరిస్తున్న 12 వాహనాలను గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు వెంటనే నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య మాట్లాడుతూ... వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై నడపడం చట్టవిరుద్ధమని తెలిపారు. వాహనాల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల విచారణ వంటి అంశాల్లో నెంబర్ ప్లేట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కొంతమంది వాహనదారులు నిబంధనలను పట్టించుకోకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్నారని, అలాంటి వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోతే దొంగతనాలు, ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తించడం కష్టమవుతుందని, అందువల్ల ప్రతి వాహన యజమాని తప్పనిసరిగా నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని సూచించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు:డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు.* ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.* కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.* మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధం.* రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేయరాదు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణించరాదు. ఆటోలలో అనుమతించిన సీట్ల సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించరాదు.* పాఠశాల విద్యార్థులను, కూలీలను ఆటోలలో అధిక సంఖ్యలో తీసుకెళ్లరాదు.* డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడరాదు.* రేసింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్ చేయరాదు.* నిర్ణీత వేగ పరిమితులను పాటిస్తూ వాహనాలు నడపాలి.* ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచికలను తప్పనిసరిగా అనుసరించాలి. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసు శాఖకు సహకరించాలని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య కోరారు.

# విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి: అడిషనల్ ఎస్పీ రమేష్

**నల్లగొండ**



విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రమేష్ గారు సూచించారు మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని లయన్స్ భవన్ లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభకు పురస్కారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించేందుకు అనుక్షణం తపిస్తూ చదవాలని సూచించారు. అనంతరం జిల్లాలోని 33 మండలాల్లో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులకు మోమెంటో, శాలువా సన్మానం, సర్టిఫికెట్ అదేవిధంగా 1000 క్యాష్ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేషనల్ ట్రెజరర్ నూనె సుదర్శన్ గారు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి తల్లిదండ్రులకు, మీ పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని అదేవిధంగా ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు అనుక్షణం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్ ప్రెసిడెంట్ కోట సరిత, నేషనల్ డైరెక్టర్ కోట్ల సాయికిరణ్, రీజియన్ సెక్రటరీ గూడూరు అంజిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ నారాయణ కవిత, రవీంద్ర చారి, మాధవి, బాలు, నాగేశ్వరావు, లక్ష్మణ్, సరస్వతి, భీష్మాచార్య, విజయ్, భాస్కరరావు, గోపాల్ రావు, వెంకటేశ్వరరావు, సమీర్ బాబా, సురేష్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు విజయలక్ష్మి మాతృ శక్తి శ్రీమంత కానుక

- **కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఫౌండేషన్ చేర్మెన్ విజయక్క**
- **దేవనూర్ సర్పంచ్ రేణుక కిషన్ రావు**

**యాలాల మండలం, జూన్,09**



మండలం పరిధిలోని దేవనూర్ గ్రామంలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు "విజయలక్ష్మి మాతృ శక్తి శ్రీమంత కానుక పేరుతో కిట్టు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గడపకు చేరుకుని గర్భిణీ స్త్రీలకు చీరలు,సారెలు అవసరమైన వస్తువులతో కూడిన కానుకలను సోదరీభావంతో అందజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి కంజర్ల విజయలక్ష్మి యాదవ్ పాల్గొని గర్భిణీ స్త్రీలకు సీమంత కానుక అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీల ఆరోగ్యం,శిశు సంక్షేమం ప్రతి కుటుంబానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలకు అవసరమైన సహాయం అందించేందుకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని దేవనూర్ సర్పంచ్ రేణుక కిషన్ రావు, వికారాబాద్ జిల్లా మాజీ కోఆప్షన్ మెంబర్ అక్బర్ బాబా,మాజీ ఎంపీటీసీ మంత్రి వెంకటయ్య, వార్డు సభ్యులు ,మెట్లీ కృష్ణ స్థానిక మహిళలు గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో దేవనూర్ గ్రామ పెద్దలు,ఆశ కార్యకర్తలు సభ్యులు,అంగన్వాడి టీచర్ ఫౌండేషన్ క్రాంతి అనిల్ కుమార్ గౌడ్ ప్రకాష్ గౌడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ మోహన్ నాయక్ ఇళ్లపై ఏసీబీ సోదాలు



**హైదరాబాద్ జూన్9**



తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ జే. మోహన్ నాయక్‌కు సంబంధించిన ఆస్తులపై ఏసీబీ అధికారులు మంగళవారం తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. మాదాపూర్‌లోని నివాసం సహా మొత్తం 11 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు కొనసాగుతున్నట్లు సమాచారం. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు చేపట్టినట్లు తెలుస్తోంది. రోడ్లు, భవన నిర్మాణ కాంట్రాక్టుల కేటాయింపులో అక్రమాలు, కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేశారన్న ఆరోపణలపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. భారీగా స్థిర, చర ఆస్తులు ఉన్నట్లు అనుమానిస్తున్న అధికారులు వాటి వివరాలను సేకరిస్తున్నారు. సోదాలు సాయంత్రం వరకు కొనసాగే అవకాశం ఉందని ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. మోహన్ నాయక్ ప్రస్తుతం తెలంగాణ ఆర్అండ్‌బీ శాఖలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా ఉన్నారు.

# మోదీ నాయకత్వంలో సంక్షేమం–అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాయి: అమిత్ షా

**న్యూఢిల్లీ, జూన్ 9**



ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో గత 12 ఏళ్లలో దేశం సంక్షేమం, మౌలిక వసతులు, సామాజిక భద్రత, ఆర్థికాభివృద్ధి రంగాల్లో విశేష పురోగతి సాధించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజును పురస్కరించుకుని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. దేశంలో తొలిసారిగా పేదల సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాయని పేర్కొన్నారు. 80 కోట్ల మందికి ఉచిత రేషన్, 4 కోట్లకుపైగా పక్కా ఇళ్లు, 50 కోట్ల మందికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా, 10 కోట్ల కుటుంబాలకు ఎల్పీజీ కనెక్షన్లు అందించామని తెలిపారు. అలాగే 90కిపైగా విమానాశ్రయాలు, 140కుపైగా వందే భారత్ రైళ్లు, 1.45 లక్షల కిలోమీటర్ల రహదారులు, 3 వేల కిలోమీటర్లకు పైగా ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించామని పేర్కొన్నారు. దేశాన్ని ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిపిన ఘనత ప్రధాని మోదీకి దక్కుతుందని అమిత్ షా అన్నారు. జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా, సంపూర్ణ అంకితభావంతో పనిచేసే నాయకత్వం వల్లే ఈ మార్పు సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు..

# ప్రతి పాఠశాలలో 10 శాతం ప్రవేశాల పెంపు లక్ష్యంగా పని చేయాలి: కలెక్టర్

**ములుగు, జూన్ 9:**



జిల్లాలోని ప్రతి పాఠశాలలో కనీసం 10 శాతం విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. జీరో విద్యార్థులున్న పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచాలని తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. చిన్నబోయినపల్లి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 12 నుంచి 120 మందికి పెంచిన కానిస్టేబుల్ ధూపాటి సతీష్, గ్రామ సర్పంచ్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి, జూన్ 9**

బడి బాట కార్యక్రమంలో భాగంగా రామారెడ్డి మండలంలోని ఎస్సీ కాలనీలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం పర్యటించి ఇంటింటి ప్రచారాన్ని పరిశీలించారు. పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పలు సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.



# కండలు పెంచడానికి జిమ్ అక్కర్లేదు.. ఇవి చేయండి చాలు..

ఫిట్‌గా ఉండాలని ప్రత ఒక్కరూ కోరుకుంటారు. కండలు పెంచాలని కలగనేవారి సంఖ్య చాలా ఎక్కువగానే ఉంటారు. కానీ వీరిలో చాలా మంది జిమ్‌కు వెళ్లే సమయం లేకనో, దగ్గర్లో జిమ్ లేదనో ఏదో ఒక కారణంతో జిమ్‌కు వెళ్లరు. జిమ్‌కు వెళ్లకుండా కండలు ఎలా పెరుగుతాయి. ఫిట్‌గా ఎలా ఉంటామని అనే వారు ఉన్నారు. కానీ కండలు పెంచాలన్నా, ఫిట్‌గా ఉండాలన్నా జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. ఇంట్లోనే ఉండి కూడా కండలు పెంచేయొచ్చని, అందుకు కొన్ని కసరత్తులు చాలని చెప్తున్నారు. అంతేకాకుండా జిమ్‌లు, ఎక్విప్‌మెంట్ ఏమీ లేకుండా కండలు పెంచాలని కోరుకునే వారికి కూడా ఇవి అద్భుతంగా పనిచేస్తాయిన చెప్తున్నారు.

**ప్లాంక్**

మోచేతులు భుజాల కింద ఉండేలా.. శరీర భారం మొత్తం ముంజేతులపై (ఫోరార్మ్స్) వేసి బోర్లా కింద పడుకోవాలి. శరీరం మొత్తం స్ట్రైట్‌లైన్‌తో ఉండాలి. ఆ పొజిషన్‌లోనే ఎటూ కలదలకుండా ముంజేతులపై శరీర భారం వేసి 30 నుంచి 60 సెకన్ల పాటు ఉండాలి. భుజాలు, నడుము కండరాలు పెరిగేందుకు ప్లాంక్ ఎక్సర్‌సైజ్ ఉపయోగపడుతుంది.

**పుష్‌అప్స్**

పుష్‌అప్స్ చాలా పాపులర్ ఎక్సర్‌సైజ్. ముందుగా అరచేతులపై భారం వేసి కింద బోర్లా పడుకున్నట్టుగా వాలాలి. ఆ తర్వాత అరచేతులపై భారం వేస్తూ మొత్తం శరీరాన్ని పైకి లేపాలి. ఆ తర్వాత నేలకు తాకేలా శరీరాన్ని కిందికి తీసుకురావాలి.
మళ్లీ చేతులపై భారం వేస్తూ శరీరాన్ని పైకి లేపాలి. ఇలా పుష్‌అప్స్ కొనసాగించాలి. కొత్తగా అయితే రోజుకు 15 పుష్‌అప్స్ చేసి.. ఆ సంఖ్యను క్రమంగా పెంచుకుంటూ పోవాలి. ప్రతీ రోజు పుష్‌అప్స్ చేయడం వల్ల శరీరమంతా కండరాలు పెరిగేందుకు సహకరిస్తుంది.

**స్క్వాట్స్**

ప్రతీ రోజు 15 నుంచి 20 స్క్వాట్స్ చేయాలి. ఇవి కండరాలు బాగా పెరిగేందుకు తోడ్పడతాయి. స్క్వాట్స్ చేసేందుకు, ముందుగా రెండు కాళ్లు చాపి నిలబడాలి. అనంతరం నడుము వంచి కూర్చున్నట్టుగా చేయాలి. కుర్చీ ఉందన్నట్టు అన్నట్టుగా ఊహించుకొని కాళ్లపై భారం వేస్తూ నడుము వంచి గాల్లోనే కూర్చుకున్నట్టుగా చేయాలి. ఆ తర్వాత మళ్లీ లేవాలి. మళ్లీ కూర్చోవాలి. ఇలా రోజుకు 20 వరకు స్క్వాట్స్ చేయాలి.

**బర్పీస్**

బర్పీస్ చేసేందుకు, ముందుగా నిటారుగా నిలబడాలి. ఆ తర్వాత స్క్వాట్ చేసినట్టుగా కూర్చొని అరచేతులను నేలకు ఆనించాలి. వెంటనే కాస్త ఎగిసి కాళ్లను వెనక్కి పంపాలి.
ఆ తర్వాత అదే క్రమంలో ఓ పుషప్ చేసి వెంటనే ఎగిరిపైకి లేవాలి. ఇది వెంటవెంటనే రిపీట్ చేస్తుండాలి. బర్పీస్ చేయడం వల్ల పూర్తి శరీరంలోని కండరాలు పెరిగేందుకు తోడ్పడుతుంది.

**లంజెస్**

ముందుగా రెండు కాళ్లపై నిలబడాలి. ఆ తర్వాత ఏదో ఒక కాలితో ముందుకు అడుగువేయాలి. ఆ తర్వాత నడుమును వంచి.. చాపిన కాలిని కూడా వంచి.. మోకాలు 90 డిగ్రీల కోణంలా నేలకు తాకించాలి. ఆ తర్వాత మళ్లీ లేచి.. ఇంకో కాలితో ఈ పద్ధతిని రిపీట్ చేయాలి. ఒక్కో సెట్‌కు కనీసం 15 వరకు లంజెస్ చేయాలి. ఇది చేసేందుకు సింపుల్‌గానే ఉన్నా.. చాలా అవయవాల్లో కండలు వ్యాకోచించేందుకు తోడ్పడుతుంది.

**వార్మప్ పక్కా**

ఎక్సర్‌సైజ్‌లు కొత్తగా చేస్తున్న వారు ముందుగా కాస్త వార్మప్ చేయాలి. క్రమంగా ఆ తర్వాత క్రమంగా పెంచుకుంటూ వెళ్లాలి. ప్రతీ రోజు వ్యాయమం చేయడం వల్ల శరీరం దృఢంగా, ఫిట్‌గా మారడంతో పాటు బరువు కూడా తగ్గొచ్చు. ఆరోగ్యానికి కూడా మంచిది.



# తల్లిపాలతో శిశువుకు ఇన్ని ప్రయోజనాలా!

ప్రతి శిశువుకు తొలి ఆహారం తల్లిపాలే. ప్రతి శిశువు తప్పకుండా తల్లిపాలు తాగాలని వైద్యులు కూడా చెప్తారు. తల్లులకు కూడా తల్లిపాల గురించి వివరిస్తారు వైద్యులు. అంతేకాకుండా తల్లిపాల ప్రాధాన్యతను తెలపడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ప్రతి ఏటా వారోత్సవాలు జరుపుతుంది. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వీటిపై అందరికీ అవగామన ఉండాలని డబ్ల్యూహెచ్ఓ ప్రతి సంవత్సరం కొత్త నినాదంతో వారోత్సవాలు జరుపుతుంది. అయితే చాలా మంది తల్లిపాలు.. శిశువు ఆకలి తీర్చడానికి, శిశువుకు కావాల్సిన పోషకాలు అందించడానికి మాత్రమే అనుకుంటారు. అందుకే చాలా మంది డబ్బాలు, మార్కెట్లో లభించే మిల్క్ పౌడర్‌తో పాలు తయారు చేసి పిల్లలకు పట్టించేస్తుంటారు. కానీ తల్లిపాలు కేవలం ఆకలిని మాత్రమే తీర్చవని, శిశువుకు రక్షణ కవచంలా ఉంటాయని నిపుణులు చెప్తున్నారు. బిడ్డ పుట్టిన తర్వాత తొలిసారి తల్లి నుంచే వచ్చే పాలని ముర్రుపాలు అంటారు. ఇవి తల్లి బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో ఉయోగపడతాయి. బిడ్డ పుట్టిన గంటలోపు శిశువుకు అందే ఈ పాలు జీవితాంతం వారు ఆరోగ్యంగా ఉండటంలో కీలక పాత్ర పోషిస్తాయి. వ్యాధుల్ని సమర్థవంతంగా ఎదుర్కొనే యాంటీ బాడీలు, పోషకాలు తల్లిపాలలో ఉంటాయి. పాలివ్వడం బిడ్డ ఆరోగ్యానికి మాత్రమే కాదు.. తల్లికి కూడా ఎంతో మంచిది అంటున్నారు వైద్యులు.

**జీర్ణ ఆరోగ్యం..**

తల్లి పాలలో ప్రీబయోటిక్స్, ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి శిశువు జీర్ణవ్యవస్థలో ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఇది జీర్ణశయాంతర సమస్యలను నివారించడానికి, పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది.

**రోగనిరోధక వ్యవస్థకు..**


తల్లి పాలలో యాంటీబాడీస్, ఎంజైమ్‌లు, తెల్ల రక్త కణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శిశువు రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. జీవితంలోని క్లిష్టమైన ప్రారంభ దశల్లో చెవి ఇన్‌ఫెక్షన్‌లు, తామర, అలెర్జీలు, అనారోగ్యాలతో సహా అనేక రకాల ఇన్‌ఫెక్షన్‌లకు వ్యతిరేకంగా ఇది రక్షణ కవచంగా పనిచేస్తుంది.

**సరైన పోషకాహారం..**

నవజాత శిశువులకు తల్లి పాలు ప్రకృతి అందించే పరిపూర్ణ ఆహారం. ఇది శిశువు అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ప్రోటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలతో సహా పోషకాల సమతుల్యతను కలిగి ఉంటుంది. ఇది సులభంగా జీర్ణమవుతుంది. సరైన పెరుగుదల, అభివృద్ధికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తుంది.

**దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా..**

స్థూలకాయం, మధుమేహం, కొన్ని రకాల క్యాన్సర్ వంటివి భవిష్యత్తులో దీర్ఘకాలిక వ్యాధులను ఎదుర్కొనే ప్రమాదాన్ని తల్లిపాలు తగ్గించాయి. తల్లి పాలలో ఉండే బయోయాక్టివ్ భాగాలు శిశువు జీవక్రియ, రోగనిరోధక వ్యవస్థను ప్రోగ్రామింగ్ చేయడానికి దోహదం చేస్తాయి.





# పేరెంట్స్.. పిల్లల మాట కాస్త వినండి!

ప్రస్తుత తరం ముందు ఉంటున్న అతిపెద్ద ఛాలెంజ్ పేరెంటింగ్. గతంలో తరహాలో పిల్లలు ఎలా పెంచాలో నేర్పించడానికి అమ్మమ్మలు, తాతయ్యలు ఈ తరం వారి దగ్గర ఉండటం లేదు. వాళ్లెక్కడో ఊర్లో ఉంటే.. వీళ్లు ఉద్యోగాలతో దూరంగా సిటీలో ఉంటుంటారు. ఈ బిజీ లైఫ్‌లో పెళ్ళి ఆ తర్వాత పిల్లలు పుట్టేస్తారు. కానీ ఆ పిల్లలను ఎలా పెంచాలి? అనేది ప్రతి యంగ్ పేరెంట్స్‌కు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతోంది. కొందరైతే ఏదో అలా పెంచేస్తూ ఉంటారు. దీని వల్ల ప్రస్తుతం పిల్లలకు, తల్లిదండ్రులకు మధ్య ఉండాల్సిన బాండింగ్ అనేది బలహీనపడుతోందని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. ఇందుకు అనేక కారణాలు ఉన్నప్పటికీ.. ముఖ్యంగా పేరెంటింగ్‌పై పేరెంట్స్‌కు ఉన్న అవగాహన లేమి అతిపెద్ద, మూల కారణంగా చెప్తున్నారు నిపుణులు. పేరంట్స్‌కు పిల్లలకు మధ్య అనేక విషయాల్లో దూరం పెరిగిపోతుంది. ఇక ఉద్యోగస్థులైన తల్లిదండ్రలకు ఈ సమస్య మరీ ఎక్కువ. పిల్లలకు తల్లిదండ్రులకు మధ్య పలు రకాల వైరుధ్యాలు వస్తున్నాయని పిల్లల నిపుణులు చెబుతున్నారు.

**కమ్యూనికేషన్ కావాలి:**

కొన్నిసార్లు పిల్లలు తమ భావాలను తమ తల్లిదండ్రులతో పంచుకోరు. అసలు దానికి కారణమేంటి? కమ్యూనికేషన్ అనేది ప్రతి బంధంలో చాలా కీలకం, ఇతరుల భావాలను అర్థం చేసుకోవడానికి కమ్యూనికేషన్ సహాయపడుతుంది. పేరెంటింగ్ ఎలా చేస్తున్నారనేది ముఖ్యం కాదు, పిల్లల భావాలను, వారు ఏమనుకుంటున్నారో వినడం, అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. పిల్లలు తమ భావాల గురించి మాట్లాడేలా ప్రోత్సహించడం కూడా చాలా ముఖ్యం.

**చిరునవ్వు తప్పనిసరి:**

కొన్నిసార్లు పిల్లలు తల్లిదండ్రులు ముఖాల్లో కనిపించే చికాకు చూసి వారి భావాలను చెప్పడంలో వెనుకాడుతారు. అందుకే వారు తమ స్వంత భావాలను వారితో పంచుకోరు. చికాకు, కోపం తమ వరకే ఉండాలి. పిల్లల వద్దకు వచ్చే వరకు అంతా మరిచిపోవాలి

**పిల్లలకీ టైమ్ ఇవ్వాలి:**

కొంతమంది తల్లిదండ్రులు తమ పనుల్లో ఎప్పుడూ బిజీగా ఉంటారు. అందువల్ల, పిల్లలు తమ తల్లిదండ్రులతో మాట్లాడటానికి ఇదే సరైన సమయమని భావించరు. ఇది వారి మధ్య కమ్యూనికేషన్ గ్యాప్‌ను సృష్టిస్తుంది. అందుకే ప్రతి పేరెంట్ కూడా తమ పిల్లలకు తప్పకుండా కాస్తంత సమయం కేటాయించాలని చెప్తున్నారు నిపుణులు.
బిజీ లైఫ్, టెన్షన్ అన్నీ ఉంటాయి.. కానీ అవి మన పిల్లలపై ప్రభావం చూపేలా ఉండకూడదని సూచిస్తున్నారు.

**ఆసక్తి మనలోనూ ఉండాలి:**

కొన్నిసార్లు పిల్లలు తమ భావాలను పంచుకోవడానికి ఆశగా ఎదురుచూస్తుంటారు. అలాంటి సమయంలో కసురుకుని, ఇప్పుడు కాదు అంటూ వారిని పక్కన పెట్టేయకండి. అది వారిని మానసికంగా దెబ్బతీస్తుంది. పిల్లలు ఏదైనా చెప్పడానికి ఆసక్తితో వస్తే వారి కోసం ఒక్క ఐదు నిమిషాల సమయం కేటాయించండి. ఆ సమయంలో వారి చిలిని మాటలను వినడానికి ప్రయత్నించండి.

**సమస్యను పెద్దదిచేయొద్దు:**

పిల్లలతో స్నేహ భావం పెంచుకునేలా ప్రవర్తించాలి. చిన్న విషయాన్ని పెద్దదిగా చూడకూడదు. పిల్లలు అన్నాక తప్పులు చేస్తారు. అది వాళ్లు కావలని చేసేవి కావు. తెలిసీ తెలియక జరిగే పొరపాట్లు. పిల్లలు చేసే పొరపాట్లను తప్పులుగా భావించి వారిపై కోప్పడటం చేయకూడదు. వారిని అర్థమయ్యేలా వివరించాలి. ఎంతైనా పిల్లలపై అరిసినంత మాత్రానో, కొట్టడంతోనో జరిగిన తప్పు సరైపోదు కదా. కానీ పిల్లలు చేసింది ఏంటి తప్పు? ఎందుకు తప్పు? అనేది మాత్రం వారికి తప్పకుండా వివరించాలని నిపుణులు చెప్తున్నారు. అలా కాకుండా అతిగారాబం చేయడం కూడా మంచిది కాదని హెచ్చరిస్తున్నారు.

# ఇకపై అలాంటి పాత్రలను మాత్రమే ఎంచుకోవాలనుకుంటున్నా..



కన్నప్ప సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్న ప్రీతి ముకుందన్.. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయారు. ఇటీవల బ్లాస్ట్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ భామ ఇప్పుడు వరుస అవకాశాలు అందుకుంటూ ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రీతి, తను నటిస్తున్న చిత్రాలు, పాత్రల ఎంపిక గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. సినిమాల ఎంపిక గురించి ప్రీతి ముకుందన్ మాట్లాడుతూ.. "నేను ఎంచుకుంటున్న కథలు చాలా కొత్తగా ఉంటున్నాయి. ఒకేలాంటి పాత్రలు కాకుండా ప్రతి మూవీలోనూ వైవిధ్యం ఉండేలా చూసుకుంటున్నాను. 'ఇదయం మురళి' చిత్రంలో నేను ఒక పద్ధతైన సంప్రదాయ హీరోయిన్ పాత్రలో కనిపిస్తుండగా, 'దశమకన్' సినిమాలో మాత్రం చాలా అమాయకపు యువతిగా నటిస్తున్నాను.

అలాగే పాపులర్ యాక్టర్ అశోక్ సెల్వన్ కాంబినేషన్‌లో చేస్తున్న మరో సినిమాలో, నేను భావోద్వేగాలతో కూడిన, చాలా మెచ్యూర్డ్ పాత్రను పోషిస్తున్నాను. వీటితో పాటు హిందీ చిత్రాల్లో కూడా నటించాలని నాకు చాలా ఆశగా ఉంది" అని చెప్పారు. తన కెరీర్ ప్లానింగ్ గురించి వివరిస్తూ.. "ప్రస్తుతం నేను కాస్త నెమ్మదించి, నా సినిమాలు ప్రేక్షకులకు ఎలా నచ్చుతున్నాయో గమనిస్తున్నాను. నా నటనను నేనే అంచనా వేసుకుని, ఆ తర్వాతే మరిన్ని కొత్త ప్రాజెక్టులను ఓకే చేయాలనుకుంటున్నాను. ఈ ఏడాది నావి కనీసం 5 నుండి 6 చిత్రాలు విడుదలవుతాయని ఆశిస్తున్నాను. సాధారణంగా ప్రేక్షకులు నన్ను గ్లామరస్ కమర్షియల్ హీరోయిన్ పాత్రల్లో చూడాలని కోరుకుంటారు. కానీ నేను మాత్రం ప్రస్తుతం అస్సలు వదులుకోకూడని అద్భుతమైన కథలను మాత్రమే ఎంచుకోవాలని ఫిక్స్ అయ్యాను" అని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 'మకుటం' టీజర్ అప్డేట్ ఇచ్చిన విశాల్..

కోలీవుడ్ హీరో విశాల్ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ.. ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారారు. 'మకుటం' సినిమాలో ప్రధాన పాత్రలో నటించడంతో పాటు దర్శకత్వం బాధ్యతలు కూడా తీసుకున్నాడు. తమిళంలో 'మగుడం' పేరుతో రాబోతుంది. ఆర్ బి చౌదరి సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. విశాల్ సరసన దుషారా విజయన్, అంజలి హీరోయిన్లుగా నటిస్తుండగా.. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. మకుటం' చిత్రం పూర్తిగా సముద్రం బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఒక పవర్‌ఫుల్ మాఫియా, క్రైమ్ డ్రామా అని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన టీజర్ రాబోతున్నట్లు విశాల్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. "చివరికి, దర్శకుడిగా నా అధికారిక అరంగేట్రం జరుగుతోంది. ఈ కల నిజం కావాలని నేను గత 30 ఏళ్లకు పైగా ఎంతో ఆశతో, ఆరాటంతో ఎదురుచూశాను. మకుటంతో కల నిజం కాబోతోంది. మేము ఎంతో శ్రద్ధగా, ఇష్టపడి రూపొందించిన ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురాబోతున్నందుకు చాలా ఉత్సాహంగా ఉంది. జూన్ 10న 'మకుటం' టీజర్‌ను మీ ముందుకు తీసుకువస్తున్నాం. మాపై దేవుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలి" అని ఎమోషనల్ అయ్యారు.





# రిలీజ్‌కు సిద్ధమైన 'కొరియన్ కనకరాజు'!

మెగా హీరో వరుణ్ తేజ్ హిట్ కోసం గత కొద్ది కాలంగా సమమతమవుతున్నాడు. వరుస సినిమాలు చేస్తున్నప్పటికీ బాక్సాఫీసు వద్ద ఆశినంత స్థాయిలో విజయాన్ని దక్కించుకోలేకపోతున్నాయి. అయినప్పటికీ ఆయన ఏ మాత్రం నిరాశ చెందుకుండా వరుస ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తున్నాడు. ప్రస్తుతం వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు'. ఇందులో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు యూవి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే కొంతశాతం పూర్తి కాగా.. విడుదలైన టీజన్, ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను సొంతం చేసుకున్నాయి. ఇక ఇప్పుడు షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా ఎప్పుడెప్పుడు విడుదల అవుతుందా? అని అంతా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్.అంతేకాకుండా జూన్ మూడో వారంలో స్పెషల్ గ్లింప్స్‌ను కూడా విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. మెగా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఆ కఠిన సమయంలో నాకు అండగా నిలిచింది వాళ్లే..

'ప్రేమదేశం' సినిమాతో యూత్ ఫేవరెట్ హీరోగా మారాడు అబ్బాస్. ఆ తర్వాత ప్రేమకథా చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయడంతో పాటుగా లవర్ బాయ్ అనే ట్యాగ్ దక్కించుకున్నాడు. అయినప్పటికీ కొద్ది కాలం తర్వాత అవకాశాలు తగ్గాయి. దీంతో సినిమా ఇండస్ట్రీకి కొంత గ్యాప్ ఇచ్చిన అబ్బాస్ హార్పిక్ యాడ్‌లో చేశాడు. దీంతో ఆయనపై ఎన్నో విమర్శలు వచ్చాయి. సిల్కర్ స్క్రీన్‌పై హ్యాండ్సమ్ హీరోగా కనిపించిన అబ్బాస్ యాడ్‌లో చూడలేకపోయిన అభిమానులు కూడా ఆందోళన చెందారు. ఆ తర్వాత ఆయన ఇండియాలోనే కనిపించలేదు.కుటుంబం కోసం విదేశాలకు వెళ్లిపోయాడు.మళ్లీ ఇటీవల వచ్చిన జీవి ప్రకాష్ 'హ్యాపీరాజ్' సినిమాతో ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చాడు.అయితే ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో పాటుగా అభిమానుల ఆనందానికి కారణమైంది. అలాగే క్రైమ్ థ్రిల్లర్ ఎగ్జామ్ వెబ్ సిరీస్‌లోనూ నటించాడు. ఇది కూడా సూపర్ హిట్ కావడంతో ప్రస్తుతం ఆయనకు వరుస అవకాశాలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అబ్బాస్ చేతిలో ఒక్క సినిమా ప్రాజెక్ట్ కూడా లేని కష్టకాలంలో ఆ హార్పిక్ బ్రాండ్ తనకు దేవుడిలా అండగా నిలిచిందని అబ్బాస్ పేర్కొన్నాడు.



"హార్పిక్ యాడ్ చేయడం వల్లే నా ప్లేట్‌లోకి అన్నం వచ్చింది. దాదాపు ఎనిమిది సంవత్సరాల పాటు ఆ యాడ్ కాంట్రాక్ట్ ద్వారా లభించిన డబ్బుతోనే నేను నా కుటుంబాన్ని పోషించాను. ఆర్థికంగా అంతో ఇంతో స్థిరపడగలిగాను. ఆ బ్రాండ్ యాజమాన్యం నన్ను ఎంతో సపోర్ట్ చేసింది" అని అబ్బాస్ వివరించాడు.


# ఫుల్ స్వింగ్‌లో 'కింగ్100' షూటింగ్..

టాలీవుడ్ మన్మథుడు అక్కినేని నాగార్జున ఇప్పటికీ వరుస సినిమాలతో కుర్ర హీరోలకు గట్టి పోటీనిస్తున్నారు. ఆయన కొడుకులు అక్కినేని అఖిల్, అక్కినేని నాగచైతన్య కంటే యంగ్‌గా కనిపిస్తూ.. ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారు. ఇకఆయన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 100వ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు రా. కార్తీక్ దర్శకత్వం వహిస్తుండగా.. ఇందులో టబు కీలక పాత్రలో నటిస్తోంది. నాగార్జునకు జోడీగా ఐశ్వర్య రాజేష్ హీరోయిన్‌గా కనిపించనుంది. యాక్షన్ డ్రామా ఎమోషన్స్ కలిపి దీనిని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ సైలెంట్‌గా దూసుకెళ్తోంది. అంతేకాకుండా దాదాపు షూటింగ్ చివరి దశకు చేరుకున్నట్లు సమాచారం.

త్వరలోనే చీత్రీకరణ పూర్తి చేస పోస్ట్ ప్రొడక్షన్ పనులపై ఫోకస్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోందట. మ్యూజిక్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను విడుదల చేసేందుకు సోలో తేదీతో పాటు స్పెషల్‌గా థియేటర్స్‌లోకి తీసుకురావాలని మూవీ మేకర్స్ చూస్తున్నారట. ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తాజా సమాచారం ప్రకారం.. ఈ మూవీని ఈ ఏడాది దసరా పండుగ కానుకగా అక్టోబర్ 20కి థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు టాక్. టైటిల్ ఖరారు కానీ ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్, టీజర్‌ను కూడా త్వరలోనే రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ అప్డేట్‌తో అక్కినేని ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.



# 'డ్రాగన్' సినిమాలో మలయాళ ముద్దుగుమ్మ!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'డ్రాగన్'. ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ కోసం నందమూరి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోందిఈ సినిమా గురించి తాజాగా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. మలయాళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి దర్శన రాజేంద్రన్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఆమె ఇప్పటికే షూటింగ్‌లో కూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది.

మూవీలో ఆమె పాత్ర చాలా ఎమోషనల్‌గా, కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని సమాచారం. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. కాగా.. జూలై నెలలో చిత్ర యూనిట్ శ్రీలంక వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అక్కడ ఒక భారీ షెడ్యూల్‌ను ప్లాన్ చేశారట. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా, రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది షూటింగ్ పూర్తి చేసుకుని, వచ్చే ఏడాది అంటే 2027, జూన్ 11న 'డ్రాగన్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.

# రాత్రింబవళ్ళు కష్టపడే ఆ లక్షలాది మంది సిబ్బందికి దక్కాల్సిన గౌరవం దక్కడం లేదు

బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'భారత్ భాగ్య విధాత'. ఈ సినిమా 2008 ముంబై ఉగ్రదాడుల నేపథ్యంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. మనోజ్ తపాడియా దర్శకత్వం వహించగా.. ఈ మూవీని మణికర్ణిక ఫిల్మ్స్, పరమాన్స్ క్రియేషన్స్, యునోయా ఫిల్మ్స్ ఫ్లోటింగ్ రాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై సంయుక్తంగా నిర్మించారు. షూటింగ్ పూర్తి చేసుకుని జూన్ 12న థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కంగనా.. సమాజంలో నర్సులు, హెల్త్‌కేర్ సిబ్బందిని చూసే విధానంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నర్సుల పట్ల ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలని కోరారు.



"మన సమాజంలో నర్సింగ్ వృత్తిని చాలా తక్కువ చేసి చూస్తారు. నిజం చెప్పాలంటే, దాన్ని ఒక గ్లామర్ వృత్తిగా మార్చేశారు. హాస్పిటల్‌కు వస్తే నర్సులతో కాసేపు టైమ్‌పాస్ మాట్లాడొచ్చు అనే చులకన భావం చాలామందిలో ఉంది. మా సినిమాలో కూడా దీనిపై ఒక డైలాగ్ ఉంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. మనం హాస్పిటల్ అనగానే కేవలం డాక్టర్ల గురించే ఆలోచిస్తామని, కానీ రోగులను శుభ్రం చేయడం నుండి హాస్పిటల్‌ను నడపడం వరకు ప్రతి పనినీ నర్సులే చూసుకుంటారని కంగనా గుర్తుచేశారు. రాత్రింబవళ్ళు కష్టపడే ఆ లక్షలాది మంది సిబ్బందికి దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని అన్నారు. ఈ సినిమా చూశాకైనా నర్సుల పట్ల ప్రజల చూపులో కొంచెం మార్పు వచ్చినా, తమ ప్రయత్నం విజయవంతమైనట్లేనని కంగనా రనౌత్ తెలిపారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.